# ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

- వ్యాధి నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా వ్యాప్తంగా పీహెచ్‌సీల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు
- పాల్గొన్న వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు



సన్మానిస్తున్న సేవా తరుణి ప్రతినిధులు

## ఎయిడ్స్‌పై సమాజంలో చైతన్యం పెంచాలి

తొర్రూరు, డిసెంబర్ 1: ఎయిడ్స్ నివారణపై సమాజంలో ప్రతి ఒక్కరిని చైతన్యపరిచేలా విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందని జనరల్ సర్జన్ డాక్టర్ రంజిత్ కుమార్ సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు వజినపల్లి శైలజ నేతృత్వంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఎయిడ్స్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయని, ఎంతోమందికి అవగాహన లేక ఈ వ్యాధి బారిన పడడం బాధాకరమన్నారు. నియంత్రణ ఒక్కటే సరైన మార్గమని చెప్పారు. అనేక సంస్థలు ఎయిడ్స్ సోకే విధానంపై వివిధ రూపాల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో అవగాహన లేక కేసుల సంఖ్య పెరుగుతుందన్నారు. వ్యాధిగ్రస్తులను ఆదరిస్తే వారి జీవితకాలం పెరిగే అవకాశం ఉంటుందనారు. ప్రతిరోజూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటూ రోగనిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ డాక్టర్ వీ శారద, క్లబ్ సభ్యులు వీ సబిత, డీ విజయ, శ్రీరామ విజయ, స్కూల్ హెచ్‌ఎం జయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




కేసముద్రం: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

తొర్రూరు, డిసెంబర్ 1: ఎయిడ్స్ వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పీ వనజ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎయిడ్స్ నిర్మూలణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ రాకుండా నిర్మూలించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దవాఖానల్లో రక్త మార్పిడి జరిగేటప్పుడు తగిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు జాగ్రత్తలు పాటించి శారీరక శుభ్రత పాటిస్తే అంటు వ్యాధులు రావన్నారు. రాబోయే తరం పిల్లలకు సైతం ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం మనపై ఉందున్నారు. కార్యక్రమంలో కే రజని, రేణుకాదేవి, కళాశాల కోఆర్డినేటర్ యూ స్నేహలత, జీ ప్రవళిక, పీ పావని, జీ సుమశ్రీ, అస్మా బేగం, రుబీనా, జీ స్వరూప, ఉమ, చంద్రకళ, అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రంలో..**

కేసముద్రం: ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రయాకాంతంగౌడ్ మాట్లాడారు. ప్రపంచాన్ని వణికిస్తున్న మహమ్మారి ఎయిడ్స్ అని, నివారించగలమన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తొర్రూరు: ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు




కురవి: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**కురవిలో అవగాహన ర్యాలీ**

కురవి: ఎయిడ్స్ నివారణపై అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విరాజిత అన్నారు. శుక్రవారం దవాఖాన సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ మహమ్మారి రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల సలహాలు, సూచనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో గౌసొద్దీన్, సూపర్‌వైజర్ పద్మాబాయి, ఏఎన్‌ఎం నసీమ, కుమారి, దేవీ, జ్యోతి, సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడూరులో..**

చిన్నగూడూరు: ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ జాగ్రత్తలపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, వ్యాధిగ్రస్తులను సమాజంలో స్వేచ్ఛగా జీవించే విధంగా మనవంతు భరోసా కల్పించాలన్నారు. ఎయిడ్స్‌పై ప్ర జల్లో ఉన్న అపోహలను రూపు మాపాలన్నారు. కార్య క్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు, నర్సుబాయి, శ్యామల, శ్రీవాణి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**డోర్నకల్‌లో..**

డోర్నకల్: ఎయిడ్స్ నివారణపై అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ నుంచి అమ్మపాలెం వరకు నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించి ప్రజల్లో భయాందోళనలు పోగొట్టాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వీరబాబు, సూపర్‌వైజర్ వెంకన్న, ప్రమీల, విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



డోర్నకల్: పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



చిన్నగూడూరు: ఉగ్గంపల్లిలో ర్యాలీ తీస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

# బేడ(బుడగ)జంగాల ఐక్యతకు కృషి చేయాలి

తొర్రూరు, డిసెంబర్ 1: బేడ(బుడగ) జంగాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని నేషనల్ బేడ(బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం(ఎన్ బీబీజేఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు పస్తం సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఎన్‌బీబీజేఆర్పీఎస్ ఆధ్వర్యంలో సంఘం గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రచార కన్వీనర్ తూర్పాటి పున్న వెంకన్న, రాష్ట్ర ప్రచార కమిటీ నంబర్‌గా పేర్ల కుమార్, సహా కార్యదర్శిగా నిడిగొండ సుబ్రహ్మణ్యం, తొర్రూరు డివిజన్ కమిటీ నంబర్‌గా అల్లం సాయి, డివిజన్ కమిటీ నంబర్‌గా నర్కుటి మద్దయ్య, మండల కమిటీ సభ్యుడిగా గిత్త వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పస్తం సైదులు మాట్లాడుతూ.. బేడ(బుడగ) జంగం కులస్తుల ఐక్యమత్యమే మహాబలమని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే తమ హక్కుల్ని సాధించుకుందామని తెలిపారు. బేడ(బుడగ)జంగం పిల్లల భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని కోరారు. గ్రామ, మండల, జిల్లాల్లో కులాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఐక్యంగా నిర్ణయాలు తీసుకొంటూ కులాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీబీజేఆర్పీఎస్ నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, పత్తి లక్ష్మణ్, పేర్ల ముత్తయ్య, పేర్ల సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి భిక్షం, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, రాష్ట్ర కమిటీ కార్యదర్శి పేర్ల వీరస్వామి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేశ్, రాష్ట్ర కన్వీనర్ నిడిగొండ రంగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్కుటి రామరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చిల్ల కృష్ణమూర్తి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



కులస్తులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న సైదులు

# బాబా ఆలయంలో వార్షికోత్సవ పూజలు

గూడూరు, డిసెంబర్ 1: మండలంలోని సాయి మందిరంలో బాబా విగ్రహ ప్రతిష్ఠాపన 30వ వార్షికోత్సవ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. 30 సంవత్సరాల క్రితం కార్తీక మాసంలో బాబా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయంలో తయోదశి వార్షికోత్సవ పూజలను పూజారి ఆశిష్‌పాండే ఆధ్వర్యంలో వేకువజాము నుంచే నిర్వహించారు. సుప్రభాత సేవ, కాగడహారతి, మూల విరాట్‌కు అభిషేకాలు చేశారు. అనంతరం బాబాకు హారతి ఇచ్చారు. చీర విజయా భిక్షపతి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఏపూరి రవీందర్‌రెడ్డి, చెన్నబోయిన ఉప్పలయ్య, యాదగిరి, పానుగంటి శ్రీనివాస్, ముక్తవరం సత్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.



సాయిబాబాకు హారతి ఇస్తున్న పూజారి, దర్శించుకుంటున్న భక్తులు

# ముగిసిన వేంకటేశ్వరస్వామి జాతర



గుట్టపై నుంచి స్వామి వారిని తీసుకొస్తున్న అర్చకులు

రేగొండ, డిసెంబర్ 1 : మండల పరిధిలోని బుగులోని వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. మండలంలోని తిరుమలగిరి శివారు పాండవుల గుట్టపై వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు నవంబర్ 26న ప్రారంభమై, డిసెంబర్ 1న ముగిశాయి. ఐదు రోజుల పాటు జాతర వైభవంగా నిర్వ హించగా, శుక్రవారం సాయంత్రం స్వామి వారి విగ్రహాలను పల్లకీ సేవపై ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు తీసుకొచ్చారు. దీంతో జాతర ఉత్సవాలు ముగిశాయి. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఏర్పాటు చేసిన హుండీలను రేగొండ పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ జాతర ఏర్పాట్లను ఆలయ మాజీ చైర్మన్ జనార్దన్, ఈవో బిళ్ల శ్రీనివాస్, సిబ్బంది రవీందర్ పర్యవేక్షించారు.